మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ    ఎడిటర్ : నంద కిషోర్    సంపుటి : 08    సంచిక : 19    మంగళవారం 17 - 06 - 2025    పేజీలు: 8    వెల: 4

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం



3లో..

# భారత్ కొత్త వ్యూహం

- జమ్మూకశ్మీర్ నుంచి 113 కి.మీ.ల భారీ కాలువ సాధ్యాసాధ్యాలపై అధ్యయనం
- సింధు నీళ్లు పాక్‌కు వెళ్లకుండా.. ఉత్తరాది రాష్ట్రాలకు సాగునీరు
- మూడేళ్లలో రాజస్థాన్‌కు నీరందిస్తామని కేంద్రమంత్రి అమిత్ షా వెల్లడి



మన గళం, న్యూఢిల్లీ : సింధు జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునే దిశగా భారత ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. జమ్మూకశ్మీర్‌లోని అదనపు జలాలను పంజాబ్, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలకు తరలించేందుకు 113 కిలోమీటర్ల పొడవైన కాలువను నిర్మించాలని యోచిస్తోంది. ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల అధ్యయనాన్ని ప్రారంభించింది. తూర్పు నదులైన రావి, బియా స్, సట్లెజ్ నదుల పూర్తి

2లో..



## 27 కోట్ల మంది చిన్నారులు
# బడికి దూరం!

మన గళం, న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా పాఠశాల విద్యకు దూరంగా ఉంటున్న పిల్లల సంఖ్య ఆందోళనకర స్థాయిలో 27.2 కోట్లకు చేరిందని ఐక్యరాజ్యసమితి విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ (యునెస్కో)కు చెందిన గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ బృందం తన తాజా నివేదికలో వెల్లడించింది. ఇది గత అంచనా కంటే 21 మిలియన్లు ఎక్కువ కావడం గమనార్హం. ప్రస్తుత అంచనాల ప్రకారం 2025 నాటికి వివిధ దేశాలు

2 లో..




## జనగణనకు
# గెజిట్ విడుదల

మన గళం, న్యూఢిల్లీ : ఎంతోకాలంగా వాయిదాపడుతూ వస్తున్న జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది ప్రారంభం కానున్నది. దేశంలో 16 ఏండ్ల తర్వాత చేపడుతున్న ఈ జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ సోమవారం విడుదలైంది. కేంద్ర హోం శాఖ ఈ గెజిట్‌ను విడుదల చేసింది. రెండు దశల్లో జరుగనున్న ఈ ప్రక్రియ మొత్తంగా 16వదికాగా, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన. 2027 మార్చి 1వ తేదీ నాటికి ఇది పూర్తి కానుంది. తొలి దశలో భాగంగా హిమాలయ

2లో..

## ప్రధాని మోదీకి
# అరుదైన గౌరవం



- సైప్రస్‌లో ప్రధాని మోదీ రెండో రోజు పర్యటన

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: ప్రధాని మోదీ సైప్రస్ పర్యటన బిజీబిజీగా కొనసాగుతోంది. మోదీ ఎక్కడికి వెళ్లినా ఘనస్వాగతం లభిస్తోంది. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రస్తుతం ప్రధాని సైప్రస్ లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మోదీకి అరుదైన గౌరవ ం లభించింది. ఆ దేశ

2 లో..

## విశాఖలో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లను
# స్వయంగా పరిశీలించిన సీఎం

- అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్ల పరిశీలనకు విశాఖ వెళ్లిన సీఎం చంద్రబాబు
- జూన్ 21న విశాఖ ఆర్కే బీచ్‌లో యోగా డే, హాజరుకానున్న ప్రధాని మోదీ
- సుమారు ఐదు లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశం
- కార్యక్రమానికి ముందు మాక్ యోగా నిర్వహించాలని అధికారులకు సూచన




మన గళం, విశాఖపట్నం : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు విశాఖపట్నంలో పర్యటించారు. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో చేపట్టనున్న 'యోగాంధ్ర' కార్యక్రమం ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొననుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా జరగనున్న ఈ యోగా దినోత్సవ కార్యక్రమానికి సుమారు ఐదు లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆర్కే బీచ్‌తో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన ఏర్పాట్లను ముఖ్యమంత్రి చంద్రబాబు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. యోగాంధ్ర 2025 నోడల్ అధికారి ఎంటీ కృష్ణబాబు... యోగా దినోత్సవం కోసం చేసిన ఏర్పాట్లను ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే, బీచ్ రోడ్డు వెంబడి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని విశాఖ జిల్లా కలెక్టర్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు 607 సచివాలయాల సిబ్బంది హాజరవుతున్నారని, వారిని సమన్వయం చేస్తున్నామని అధికారులు

2 లో..




## ఒక్క ఓటుతో
# టీడీపీ విజయం

మన గళం, అమరావతి : ఎన్టీఆర్ జిల్లాలోని కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పీఠాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. టీడీపీ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు ఛైర్మన్ గా.... గతంలో ఇండిపెండెంట్‌గా గెలిచి టీడీపీకి మద్దతు ప్రకటించిన శ్రీదేవి వైస్ ఛైర్ పర్సన్

2 లో..

## ప్రభుత్వం పిచ్చి
# చేష్టలకు దిగుతోంది



మన గళం, అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు బెదిరింపు రాజకీయాలకు భయపడేది లేదని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబా బు అన్నారు. వైసీపీ అధినేత జగన్ పర్యట నలను

2లో..

# సెర్ప్‌కు 25 ఏళ్లు




మన గళం, అమరావతి : గ్రామాల ఆర్థిక అభివృద్ధి కోసం, గ్రామాల్లో పేదరిక నిర్మూలన కోసం తీసుకొచ్చిన గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)ను గ్రామీణ మహిళలు ఓ ఉద్యమంలా తీసుకెళ్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడారు. తొలుత వెలుగు అనేక ఓ కార్యక్రమాన్ని చేపట్టగా.. అది కాలక్రమేనా సెర్ప్‌గా రూపాంతరం చెందిందన్నారు. సెర్ప్‌ను తీసుకొచ్చి నేటికి 25 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా గ్రామీణ మహిళలకు, సెర్ప్ ఉద్యోగులకు సీఎం అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో ముఖ్యమంత్రి పోస్ట్ చేశారు. 'సరిగ్గా 25 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు అనే ఒక మారుమూల ప్రాంతంలో వెలుగు అనే ఒక కార్యక్రమాన్ని ప్రారంభిం

2లో..

# కన్నకూతురినే కిడ్నాప్

- కంబదూరు మండలం కురాకులపల్లిలో కిడ్నాప్ కలకలం
- భర్తతో కలిసి యువతి బైక్‌పై వెళ్తుండగా కిడ్నాప్



మన గళం, అనంతపురం : జిల్లాలోని కంబదూరు మండలం కురాకులపల్లిలో కిడ్నాప్ కలకలం రేపింది. కన్న తల్లిదండ్రులే కూతురిని కిడ్నాప్ చేశారు. ఎస్టీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న యువతి ఇటీవల ప్రేమ వివాహం చేసుకుంది. దీంతో తల్లిదండ్రులు ఆమెపై కక్ష పెంచుకున్నారు. భర్తతో కలిసి యువతి బైక్‌పై వెళుతుండగా కిడ్నాప్ చేశారు. పథకం ప్రకారం 11 మందితో కలిసి యువతిని కిడ్నాప్ చేశారు. ఈ కిడ్నాప్‌ను పోలీసులు ఛేధించారు. ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉన్న తిరుపతమ్మ అనే యువతిని సొంత కుటుంబసభ్యులే కిడ్నాప్ చేశారు. ఆస్తి కోసం కిడ్నాప్ చేయడంతో పాటు కుటుంబసభ్యుల ఆమోదం లేకుండా మరొకరిని వివాహం చేసుకుందనే ఆగ్రహంతో తిరుపతమ్మను కిడ్నాప్ చేసి బెంగళూరుకు తరలించారు. బెంగళూరులోని బంధువుల ఇంట్లో ఉంచారు. తిరుపతమ్మ పేరు మీద ఉన్న ఆస్తులను కుటుంబసభ్యులపై ట్రాన్స్‌ఫర్ చేయాలని ఒత్తిడి తీసుకొచ్చారు. ఆస్తులను రాసియ్యకపోతే

2లో..

# భారత్ కొత్త వ్యూహం

మొదటి పేజీ తరువాయి

వినియోగంతో పాటు, సింధు జలాల ఒప్పందం ప్రకారం పశ్చిమ నదులైన సింధు, జీలం, చీనాబ్ నదుల నుంచి భారత్‌కు కేటాయించిన వాటాను సంపూర్ణంగా వాడుకోవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఫలితంగా పాకిస్థాన్‌కు వెళ్లే అదనపు నీటి ప్రవాహం గణనీయంగా తగ్గనుంది. జమ్మూకశ్మీర్‌లోని కథువా జిల్లాలో అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉఝ్ బహుళార్ధ సాధక ప్రాజెక్టును (జలవిద్యుత్, సాగునీరు, తాగునీరు) కూడా పునరుద్ధరించాలని కేంద్రం నిర్ణయించింది. చీనాబ్ నదిని రావి-బియాస్-సట్లెజ్ నదులతో అనుసంధానించే ఈ ప్రతిపాదిత కాలువ, ఇప్పటికే ఉన్న కాలువ నిర్మాణాలను జమ్మూ, పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌లలోని 13 ప్రాంతాలలో కలుపుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీని ద్వారా ఇందిరా గాంధీ కాలువకు (సట్లెజ్-బియాస్) నీటిని చేరవేయనున్నారు. ఈ పరిణామాలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, "రాబోయే మూడేళ్లలో సింధు జలాలను కాలువల ద్వారా రాజస్థాన్‌లోని శ్రీ గంగానగర్‌కు తీసుకువెళ్తాం. దీనివల్ల దేశంలోని పెద్ద విస్తీర్ణంలో సాగునీటి సౌకర్యాలు మెరుగుపడతాయి, అదే సమయంలో పాకిస్థాన్ ప్రతి నీటి బొట్టు కోసం అల్లాడుతుంది" అని అన్నారు. ఏప్రిల్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన నేపథ్యంలో, చీనాబ్ నదిపై ఉన్న బగ్లిహార్, సలాల్ జలవిద్యుత్ ప్రాజెక్టుల జలాశయాల పూడికతీత వంటి స్వల్పకాలిక చర్యలతో పాటు ఈ దీర్ఘకాలిక ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం చేపడుతోంది. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న పాకల్ దుల్ (1000 మెగావాట్లు), రాట్లే (850 మెగావాట్లు), కిరు (624 మెగావాట్లు), క్వార్ (540 మెగావాట్లు) వంటి జలవిద్యుత్ ప్రాజెక్టులను వేగవంతం చేయడం ద్వారా కూడా సింధు జలాలను మరింతగా వినియోగించుకోవాలని భారత్ భావిస్తోంది.

## 27 కోట్ల మంది
# చిన్నారులు బడికి దూరం!



మొదటి పేజీ తరువాయి

నిర్దేశించుకున్న జాతీయ విద్యా లక్ష్యాలకు దాదాపు 75 మిలియన్ల మేర వెనుకబడి ఉంటాయని జీఈఎం బృందం హెచ్చరించింది. ఈ గణాంకాలు ప్రపంచ విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను స్పష్టం చేస్తున్నాయి. బడి బయట పిల్లల సంఖ్య ఊహించిన దానికంటే ఎక్కువగా నమోదు కావడానికి గల కారణాలను కూడా నివేదిక విశ్లేషించింది. ఈ పెరుగుదలకు ప్రధానంగా రెండు కారణాలున్నాయని తెలిపింది. మొదటిది, కొత్తగా సేకరించిన విద్యార్థుల నమోదు, హాజరుకు సంబంధించిన గణాంకాల వల్ల సుమారు 8 మిలియన్ల (38 శాతం) పెరుగుదల నమోదైందని పేర్కొంది. రెండోది, 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో సెకండరీ పాఠశాల వయసు బాలికల విద్యపై విధించిన నిషేధం కూడా ఈ పెరుగుదలకు గణనీయంగా దోహదపడిందని నిన్న విడుదలైన ఈ నివేదిక వివరించింది. ఈ గణాంకాలు ప్రపంచ దేశాలు తమ విద్యా విధానాలను సమీక్షించుకుని, సార్వత్రిక విద్య లక్ష్యాలను చేరుకోవడానికి మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతున్నాయి. ముఖ్యంగా సంఘర్షణ ప్రభావిత ప్రాంతాలు, బాలికల విద్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# జనగణనకు గెజిట్ విడుదల



ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లద్దాఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో 2026, అక్టోబర్ 1 నుంచి, రెండో దశలో భాగంగా 2027, మార్చి 1 నుంచి దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో జన గణనను చేపట్టనున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సోమవారం ప్రకటించింది. ఈ సారి జనగణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుందని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు పేర్కొంది. సెక్షన్ 3, జనగణన చట్టం, 1948 ప్రకారం జన-కులగణనను చేపట్టనున్నట్టు వివరించింది.

**- 16 ఏండ్ల తర్వాత..**

దేశంలో జనగణనను పదేండ్లకోసారి నిర్వహిస్తారు. చివరిసారిగా 2011లో ఈ ప్రక్రియను చేపట్టారు. రెండు విడుతల్లో ఈ ప్రక్రియ జరిగింది. వాస్తవానికి 2021లోనే జన గణనను నిర్వహించాలి. అయితే, కొవిడ్ కారణంగా ఈ ప్రక్రియ వాయిదా పడింది. అయితే, ఇప్పుడు 16 ఏండ్ల తర్వాత తొలిసారిగా జనాభా గణనను నిర్వహించనున్నారు. దీంతోపాటు తొలిసారిగా కులగణనను కూడా చేపట్టనున్నారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటే కులగణనను కూడా చేపట్టనున్నట్టు గత నెలలో కేంద్రం వెల్లడించడం తెలిసిందే. కాగా జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి ఇప్పటికే 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్టు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. అందులో ఓ కొత్త ప్రశ్న కూడా ఉంది.

# ప్రధాని మోదీకి అరుదైన గౌరవం

మొదటి పేజీ తరువాయి

అత్యున్నత పురస్కారంతో మోదీని అకడి ప్రభుత్వం సత్కరించింది. సైప్రస్ అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారి యోస్'ని ప్రధాని అందుకున్నారు. ఈ అవార్డుతో తనను సత్కరించినందుకు సైప్రస్ ప్రభుత్వానికి ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహానికి అంకితం చేస్తున్నట్లు ప్రధాని ఈ సందర్భంగా ప్రకటించారు. ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్ ఆహ్వానం మేరకు ప్రధాని సైప్రస్ వెళ్లారు. జూన్ 15, 16 తేదీల్లో ప్రధాని అక్కడ పర్యటించనున్నారు. కాగా గడిచిన రెండు దశాబ్దాల్లో భారత ప్రధాని సైప్రస్ దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. సైప్రస్ పర్యటన అనంతరం ప్రధాని కెనడాలో జరుగుతున్న జీ7 సదస్సుకు హాజరుకానున్నారు. అనంతరం క్రొయేషియాలో కూడా పర్యటించనున్నారు.

# ఒక్క ఓటుతో టీడీపీ విజయం

మొదటి పేజీ తరువాయి

గా ఎన్నికయ్యారు. ఈ విజయంతో టీడీపీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. వివరాల్లోకి వెళితే, కొండపల్లి మున్సిపాలిటీలో మొత్తం 29 వార్డులు ఉన్నాయి. గత ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ చెరో 14 స్థానాల్లో గెలుపొందగా, ఒక స్థానంలో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. ఇండిపెండెంట్‌గా గెలిచిన శ్రీదేవి టీడీపీకి మద్దతు తెలపడంతో ఆ పార్టీ బలం 15కు చేరింది. అదే సమయంలో, అప్పటి వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తన ఎక్స్ అఫిషియో ఓటును వైసీపీకి వేయడంతో ఆ పార్టీ బలం కూడా 15కు సమమైంది. ఈ తరుణంలో, అప్పటి పార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని టీడీపీకి అనుకూలంగా తన ఎక్స్ అఫిషియో ఓటును వినియోగించుకున్నారు. అయితే, ఈ ఓటు చెల్లుబాటుపై వైసీపీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు, 2021లో కేశినేని నాని వేసిన ఎక్స్ అఫిషియో ఓటు చెల్లుతుందని స్పష్టం చేస్తూ సీల్డ్ కవర్‌లో ఆదేశాలు జారీ చేసింది. దీంతో టీడీపీ బలం 16కు పెరిగింది. ఈ క్రమంలో ఈరోజు భారీ బందోబస్తు మధ్య సీల్డ్ కవర్ ను తెరిచి అధికారులు ఫలితాలను ప్రకటించారు. చెన్నుబోయిన చిట్టిబాబు కొండపల్లి మున్సిపల్ చైర్మన్‌గా, శ్రీదేవి వైస్ చైర్మన్‌గా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. కీలకమైన మున్సిపాలిటీని టీడీపీ దక్కించుకోవడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ విజయోత్సవాలు జరుపుకున్నారు.

# సెర్ప్‌కు 25 ఏళ్లు



చాను. గ్రామీణ ప్రాంత మహిళల భాగస్వామ్యంతో గ్రామాల ఆర్థికాభివృద్ధిని సాధించడమే ఆనాటి ప్రాజెక్టు లక్ష్యం. అది కాలక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గా రూపాంతరం చెందింది. అప్పటి నుంచి లక్షలాది గ్రామీణ మహిళల జీవితాలలో, వేలాది గ్రామాలలో నిరంతరం అభివృద్ధి వెలుగులు నింపుతూ గ్రామీణ పేదరిక నిర్మూలనకు సెర్ప్ నిరంతరం కృషి చేస్తోంది. సెర్ప్ కార్యకలాపాలలో భాగస్వాములవుతూ... నవసమాజ నిర్మాతలై గ్రామీణ పేదరిక నిర్మూలనను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకువెళ్తున్న గ్రామీణ మహిళలకు... వారిని ప్రగతి పథంలో నడిపిస్తున్న సెర్ప్ ఉద్యోగులకు ఈ సందర్భంగా అభినందనలు' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# విశాఖలో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన సీఎం



మొదటి పేజీ తరువాయి



ముఖ్యమంత్రికి తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనే వారితో ముందుగా మాక్ యోగా నిర్వహించాలని ఆయన సూచించారు. కార్యక్రమం జరిగే రోజు ఉదయం 6:30 గంటల నుంచి 8:00 గంటల వరకు ఈ మాక్ యోగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రధానమంత్రితో పాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందున భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, సామాన్య ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు వచ్చేవారి వాహనాల పార్కింగ్ కోసం చేసిన ఏర్పాట్ల గురించి కూడా సీఎం ఆరా తీశారు. ఆర్కే బీచ్‌లోని ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్‌కు వెళ్లి అక్కడ కూడా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ప్రభుత్వం పిచ్చి
# చేష్టలకు దిగుతోంది



మొదటి పేజీ తరువాయి

అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. పోలీసుల వేధింపులను తట్టుకోలేక వైసీపీ నేత నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారని... ఆయన కుటుంబసభ్యులను పరామర్శించేందుకు జగన్ వెళుతుంటే... ప్రభుత్వం పిచ్చి చేష్టలకు దిగుతోందని విమర్శించారు. జగన్ అసలు బయటకే రావద్దన్నట్టుగా పోలీసుల వైఖరి ఉందని అన్నారు. జగన్ బందోబస్తు ఏర్పాటు బాధ్యత పోలీసులదేనని జగన్ పర్యటించొద్దని అనడం కరెక్ట్ కాదని అంబటి చెప్పారు. జగన్ పర్యటనల సందర్భంగా హింస సృష్టించేందుకు చంద్రబాబు, లోకేశ్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. జనాలను పెట్టి కోడిగుడ్లు, టమాటాలు వేయించాలనుకోవడం దారుణమని అన్నారు. చంద్రబాబు రాజకీయాలను చిన్నప్పటి నుంచి చూస్తున్నామని ఆయన రాజకీయాలకు తాము భయపడే ప్రసక్తే లేదని చెప్పారు.

# కన్నకూతురినే కిడ్నాప్

మొదటి పేజీ తరువాయి



చంపుతామంటూ కూడా తీవ్రస్థాయిలో బెదిరింపులకు ది గారు. దీంతో మీరు చెప్పినట్టుగానే ఆస్తులను ట్రాన్సఫర్ చేస్తానని, కళ్యాణ దుర్గం వెళ్లాక తన పేరుతో ఉన్న ఆస్తులతో పాటు ఇతరత్రా ఆస్తులను కూడా ట్రాన్స్‌ఫర్ చేస్తానంటూ కుటుంబసభ్యులకు చెప్పింది యువతి. అందులో భాగంగా బెంగళూరు నుంచి కళ్యాణదుర్గంకు తిరుపతమ్మను కుటుంబసభ్యులు తీసుకువచ్చారు. అయితే అప్పటికే తిరుపతమ్మ కిడ్నాప్ కేసు నమోదు అవడంతో పోలీసులు తనిఖీలు నిర్వహించగా.. ఓ వాహనంలో యువతితో పాటు కుటుంబసభ్యులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. కిడ్నాప్‌పై పోలీసులు లోతుగా విచారించడంతో కిడ్నాప్ వెనక ఉన్న తతంగం మొత్తాన్ని కూడా వెలికి తీశారు. తిరుపతమ్మ తల్లిదండ్రులతో పాటు కుటుంబసభ్యులే ఆస్తి కోసం ఆమెను కిడ్నాప్ చేసినట్లు పోలీసుల విచారణలో బయటపడింది.

# అర్హులైన పేదలందరికీ నగరానికి దగ్గరలో రెండు సెంట్ల స్థలాలివ్వాలి

మన గళం,కర్నూలు : కర్నూలు నగరంలోని 23వ వార్డు శ్రీరామ్ నగర్ లో సిపిఎం పార్టీ వార్డు కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ 58 59 సచివాలయాల వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం పార్టీ వార్డు నాయకులు ఎస్ అజ్మత్ అధ్యక్షత వహించారు.. ఈ ధర్నా కార్యక్రమంలో 200 మంది ఇళ్ల స్థలం లేని ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ నరసింహులు గారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఇళ్ల స్థలం లేని పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రెండు సెంట్లు స్థలము ఇవ్వాలని ఐదు లక్షల రుణమిచ్చి పేదవారి సొంతింటి కల నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పేదలు ఇళ్ల స్థలం లేక అద్దె ఇల్లులో ఉంటూ బాడిగలు చెల్లించలేక సతమతమవుతున్నారు. దీనికి తోడు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు కరెంటు చార్జీలు స్కూల్ ఫీజులు చెల్లించలేక చాలీచాలని వేతనాలతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్నారు . పేదలు ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్న గతంలో వైసీపీ టిడిపిప్రభుత్వాలుతనఅన్యాయులకు మాత్రమే స్థలాలు ఇచ్చి పేద ప్రజలకు అన్యాయం చేసింది. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పేద ప్రజలపై ఏమాత్రం ప్రేమ ఉన్న వెంటనే కర్నూలు నగరానికి దగ్గరలో ఇంటి స్థలం రెండు సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు రుణం ఇచ్చి పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చాలని చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో ప్రజలను సమీకరించి ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ పోరాటానికిసిద్ధమవుతుందని హెచ్చరించారు. అనంతరం సచివాలయ అధికారి నరసమ్మ గారికి వినతి పత్రం 200 ఇంటి స్థలం అర్జీలు ఇవ్వడం జరిగింది సచివాలయ అధికారి నరసమ్మ గారు స్పందించి మాట్లాడుతూ మీరు ఇచ్చిన అర్జీలనుప్రభుత్వానికి తెలియజేసి మీకు ఇంటి స్థలాలు ప్రభుత్వం ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ వార్డు నాయకులు టి శ్రీనివాసులు పి బాబురావు కే జానకి రామ్ ఎస్ గఫార్ వై శంకర్ వై జాన్సన్, జి లక్ష్మన్న హుస్సేన్బి లక్ష్మీదేవి మొదలగు వారు పాల్గొన్నారు.

# 5 నెలల పెండింగ్ జీతాలు ఇప్పించండి

**- సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు డిమాండ్**

మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర క్లాప్ డ్రైవర్ల 5 నెలల పెండింగ్ జీతాలు ఇప్పించాలని కోరుతూ సిఐటియు సిటీ కమిటీ సభ్యులు కుమార్ అధ్యక్షతన కర్నూలు కలెక్టర్ ఆఫీసులో జరిగే సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది,క్లాప్ డ్రైవర్ల పెండింగ్ జీతాలు విషయం మాట్లాడుతూ సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు మాట్లాడుతూ కర్నూలు నగర పరిధిలో పనిచేసే క్లాప్ డ్రైవర్లకు 5 నెలలుగా పెండింగ్లో జీతాలు ఉండటం వలన కార్మికుల కుటుంబాల గడవక చాలా అవస్థలు పడుతున్నారని తెలిపారు, కర్నూలు నగరంలో ఉండే 52 వార్డులు చెత్త లేని నగరంగా పరిశుభ్రంగా ఉన్నాయంటే క్లాప్ డ్రైవర్ల కష్ట ఫలితమేనని గుర్తు చేశారు,గత వైసిపి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ పేరుతో ఆటోలకు డ్రైవర్లను రిక్రూట్మెంట్ చేసుకుని అగ్రిమెంట్ ప్రకారం రూ :-18500 జీతం ఈఎస్ఐ, పిఎఫ్, కార్మిక చట్టాల అమలు చేస్తామని చెప్పి ఏజెన్సీలతో కార్మికుల కడుపు కొట్టారని విమర్శించారు, గతంలో కార్మికుల పోరాటం వలన కమిషనర్ గారు జోక్యం చేసుకొని స్టాండింగ్ కమిటీలో నాలుగు నెలల జీతాలు మంజూరు చేసిన వాటిని ఇవ్వడానికి కూడా అనేక రకాల ఇబ్బందులు పెడుతున్నారని గుర్తు చేశారు, ఏజెన్సీ వాడు లెటర్ ఇవ్వడం లేదని అధికారులు చెప్పు తప్పించుకుంటున్నారు తప్ప, 5 నెలల జీతాలు పెండింగ్ వారి కుటుంబాలని ఆదుకుందా మని ఆలోచన లేకపోవడం బాధాకరమన్నారు, డ్రైవర్లకు కార్మిక చట్టాలు అమలు చేయవలసిన మున్సిపల్ అధికారులు ప్రైవేటు పెట్టుబడిదారుల కంటే అధ్వానంగా ప్రవర్తిస్తున్నారని కార్మికుల హక్కులను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు,జీతాలు ఇవ్వకుండా కార్మికులను భయపెడుతూ పని చేయించుకుంటున్నారు తప్ప ఆ కార్మిక కుటుంబాలకు పోషణ ఎలా జరుగుతుందని మాత్రం ఆలోచన చేయడం లేదని బాధ వ్యక్తం చేశారు,కార్మికులకు తమరు చొరవ తీసుకొని కార్మికుల పెండింగ్ జీతాలు ఇప్పించి,ఈఎస్ఐ,పిఎఫ్, ప్రత్యామ్నయ ఉపాధిని కల్పించి కార్మికుల పక్షాన నిలవాలని విజ్ఞప్తి చేశారు,లేని పక్షాన కార్మికులకు న్యాయం జరిగేంత వరకు సిఐటియు పోరాటం చేస్తుందని తెలిపారు, ఆయన స్పందించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి జీతాలు ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్ లందరూ పాల్గొన్నారు.

# జవాబుదారీతనంతో అర్జీలు పరిష్కరించాలి




**- అధికారులకు కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదేశాలు**
**- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 14 ఫిర్యాదులు**

మన గళం, కర్నూలు నగరపాలక సంస్థ : ప్రజల నుండి వస్తున్న అర్జీలను సంబంధిత అధికారులు జవాబుదారీతనంతో సత్వరమే పరిష్కరించాలని నగం పాలక కమిషనర్ యస్. రవీంద్ర బాబు ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయం లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 14 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ యన్.చిన్నరాముడు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, లీల ప్రసాద్, టిడ్కో అధికారి పెంచలయ్య, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉల్చాల నుండి తొలిసాపురం వరకు రోడ్డు వేయాలి



మన గళం,కర్నూలు రూరల్ : తొలిసాపురం గ్రామానికి రోడ్డు వేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం డివైఎఫ్ఐ నాయకులు ప్రకాష్,హరి కిషన్ రెడ్డి రఘువరన్ తో కలిసి ప్రజా పరిష్కార వేదికలో డిఆర్ఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ కర్నూలు మండలం తొలిసాపురం గ్రామానికి మజార గ్రామమైన బసాపురం గ్రామ ప్రజలు ఏ చిన్న అవసరం వచ్చినా సచివాలయానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వ సేవలు పొందాలంటే సచివాలయం చాలా ముఖ్యమైన కేంద్రం అని అలాంటి కేంద్రానికి ఏడు కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉందని ఆ గ్రామ ప్రజలు బాధ వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. ఉల్చాల గ్రామం వరకు రోడ్డు బాగుండి ఉల్చాల నుండి తొలిసాపురం వెళ్లే దారి గుంతల దారిగా మారిపోయిందని తెలియజేశారు. ఆ దారిలో ప్రయాణం చేయాలంటే సాహసం చేయాల్సిన పరిస్థితి ఉన్నట్టు ప్రజలు వాపోతున్నట్టు తెలియజేశారు. నిత్యం ఆ దారిలో ప్రయాణం చేసే రైతులు నరక యాతన అనుభవిస్తున్నట్టు మా డివైఎఫ్ఐ కమిటీ దృష్టికి తెచ్చారని తెలియజేశారు. వర్షం పడితే రోడ్డు కనబడని పరిస్థితి ఉందని తెలియజేశారు. ఈ ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసం ఉందని ఆ విశ్వాసం నిలబెట్టుకోవడం కోసం వెంటనే జోక్యం చేసుకొని రోడ్డు నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. డిఆర్ఓ స్పందించి సంబంధిత అధికారులను పిలిపించి దానిపై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

# పాత కార్బైడ్ ఫ్యాక్టరీ బకాయి ఉన్న పి.ఎఫ్. చెల్లించాలి




మన గళం,కర్నూలు రూరల్ : కార్బైడ్ ఫ్యాక్టరీ లో పనిచేస్తున్న కార్మికులకు బకాయి పిఎఫ్ చెల్లించాలని, ఒక క్రమంగా మిషనరీ, ట్రాన్స్ఫార్మర్స్ లను తరలిస్తున్న వారిపై తగు చ ర్య తీసుకోవాలని యూనియన్ తరపున కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఆది శేషన్న గారి అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా అధ్య క్షులు పి.ఎస్.రాధాకృష్ణ, యూని యన్ నాయకులు భాస్కర్ రెడ్డి, లక్ష్మన్న లు మాట్లాడుతూ ఈ పరిశ్రమ దాదాపు25 సం.ముల క్రితం 250 మం ది కార్మికులతో ప్రారంభమైన కార్బైడ్ పరిశ్రమ వారితోపాటు పరోక్షంగా కొన్ని వందల మందికి ఉపాధి దొరికే డిది. అటువంటి పరిశ్రమ రాజకీ య వివక్షతకు గురవుతూ కుంటు తూ నడిచెడిది. అటువంటి పరిశ్ర మ వి బి ఎస్ యాజమాన్యం చేతి కి రావడంతో మరిన్ని సమస్య ల తో నడుస్తూ రావడంతో వేతనా లు సక్రమంగా ఇవ్వకపోవడం పి. ఎఫ్. సక్రమంగా కార్మిక ఖాతాలోకి వేయకపోవడం జరుగుతూ వ చ్చింది. అయినా కార్మికులు అన్ని రకాల సమస్యలు దిగమింగుతూ పరిశ్రమను మూతపడకుండగా వేరే ప్రాంతాలకి తరలిపోకుండగా కాపాడుకోవాలనుకున్నారు. ఈమ ధ్య ఈ పరిశ్రమను వి.బి.ఎస్ వారి నుండి వేరే వారు దాదాపు 500 కో ట్లు విలువచేసే పరిశ్రమను 100 కోట్లకు తీసుకొని 40 కోట్ల మాత్రం చెల్లించడం జరిగింది. కొనేటప్పు డు ఈ పరిశ్రమను ఇక్కడే కొన సాగిస్తామని కార్మికులకు రావల సిన ఈఎస్ఐపిఎఫ్ వేతనాలు చెల్లిస్తామని ఒప్పుకోవడం జరిగిం ది. ఒప్పందానికి నీళ్లు వదిలి ఆ ప రిశ్రమలో ఉన్నటువంటి యంత్రా లను, ట్రాన్స్ఫార్మర్ లను స్థానిక అధికార పార్టీ రాజకీయ నాయ కుల అండతో రాత్రికి రాత్రి తరలి స్తున్నారు. ఈ విషయం అధికా రుల దృష్టికి తెచ్చిన ప్రయోజనం ఉండడం లేదు. యంత్రాలు పోయి న తర్వాత చేసేది ఏమీ లేదు. అందువలన వాటి తరలింపును ఆపుదల చేసి వర్కర్స్ కి ఇవ్వవల సిన నష్టపరిహారం, బకాయి ఉన్న పి.ఎఫ్ వెంటనే చెల్లించి పరిశ్రమ ను నడిపి కార్మికులకు ఉపాధి క ల్పించవలసిందిగా అధికారులకు విన్నవించుకుంటున్నామని లేని పక్షంలో మరిన్ని ఆందోళన చేయ డానికి సిద్ధంగా ఉండాలని కోరా రు.

# అర్హులైన పేదలందరికీ రెండు సెంట్లు ఇంటి స్థలాలివ్వాలి

మన గళం,కర్నూలు సిటి : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వాళ్ళందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని 6 8 9 10 12 వార్డులో సచివాలయం ముందు ధర్నా చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నగర నాయకులు అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి రాజశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు గురు శేఖర్ సిపిఎం నగర నాయకులు సి జయమ్మ. పాల్గొని వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఇంటి స్థలాలు ఇస్తామని చెప్పి ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి పటాలు ఇవ్వడం జరిగింది. స్థలంలో నన్నూరు రుద్రవరం దగ్గర ఉన్నావని చెప్పినారు. స్థలము చూపించలేదు అక్కడ మౌలిక వసతులు కల్పించలేదు .తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారం రాకముందు పాదయాత్ర చంద్రబాబు నాయుడు నారా లోకేష్ టిడిపి ప్రభుత్వం అధికారం వస్తే నగరంలో రెండు సెంట్లు గ్రామాల్లో సెంటు స్థలం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది అధికారం వచ్చిన సంవత్సరం అయినా ఇంతవరకు ప్రజల ఇంటి స్థలాల కోసం కలెక్టర్ ఆఫీస్ సచివాలయాలు ఎంఆర్ఓ ఆఫీస్ చుట్టూ తిరిగిన ప్రభుత్వం ఇంతవరకు స్థలం చూపించలేదు ప్రజలు 20 సంవత్సరాల నుండి ఏ ప్రభుత్వం గానీ ఇంటి స్థలాలు ఇస్తామని చెప్తున్నారు ఇంటి పటాలు ఇచ్చి కాగితాలు మాత్రం ఇస్తున్నారు ఇప్పటికైనా ఇంటి బాడిగలు కట్టుకోలేక చాలా ఇబ్బంది పడుతున్నారు టిడిపి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు కర్నూలు నగర సమీపంలో పేదలు అర్హులైన వారందరికీ రెండు సెంట్లు స్థలము చూపించి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలుబ్యాంకుల ద్వారా రుణము ఇప్పించాలని అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు మూసా చాంద్ భాషా షేక్ అహ్మద్ కాజా బాషా మహమ్మద్ సలీం పర్వీన్ దుర్గా పకిరమా లక్ష్మీ షమీం ఫర్జానా రాంబాబు మన్యం దామోదర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# జడ్.పి.లో కోడుమూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం



మన గళం,కర్నూలు రూరల్ : కె.డి.సి.సి. బ్యాంక్ చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి ,కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆధ్వర్యంలో కోడుమూరు నియోజకవర్గం స్థాయి కమిటీలు మరియు అనుబంధ కమిటీ సభ్యులు, మండల స్థాయి కమిటీ ,అనుబంధ కమిటీ సభ్యులు గ్రామ కమిటీ మరియు క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, అన్ని మండల, పట్టణ కమిటీ సభ్యులతో కలిసి జిల్లా పరిషత్ కమిటీ హాల్ లో కోడుమూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడుమూరు నియోజవర్గం పరిశీలకులు కట్టప్ప గారి రామలింగారెడ్డి గారు బనగానపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లికార్జున రెడ్డి గారు మాజీ %ఓజ్ఞ్ఞ% బత్తిన వెంకట రాముడు గారు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, తెలుగు రైతులు, నందమూరి వీరాభిమానులు, టిఎన్ఎస్ ఎఫ్ సభ్యులు, తెలుగు రైతులు, మీడియా మిత్రులు, పత్రిక సహోదరులు, అధికారులు, మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# రెవెన్యూ అధికారులు చిత్త శుద్ధితో ప్రజలకు సేవలు అందించాలి

**- అర్జీదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించి అర్ధమయ్యే రీతిలో ఎండార్స్‌మెంట్ లు ఇవ్వాలి**
**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : :రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధి తో ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం నందవరం తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ రూమ్, రికార్డు రూము లను పరిశీలించారు. నందవరం మండలంలో రీ సర్వే కింద ఎన్ని గ్రామాలు పూర్తయ్యాయని కలెక్టర్ తహసిల్దార్ ఆరా తీశారు.. 13 గ్రామాలు పూర్తయ్యాయని, మరో నాలుగు గ్రామాల్లో చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. రీ సర్వే లో పొరపాట్లు జరుగకుండా జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు..మ్యుటేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న రైతులకు ఫారం 8 ద్వారా ఆ సర్వే నంబర్లు ఉన్న రైతులందరికీ నోటీసులు అందజేసి, విచారణ చేసి, పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. మ్యుటేషన్, రీ సర్వే ప్రక్రియలో నోటీసులు ఇవ్వడంతో పాటు, ఆ నోటీసులను అందించినట్లు రుజువులు ఉంచుకోవడం చాలా ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.. శాశ్వత కుల ధృవీకరణ పత్రం మంజూరు చేయడం ద్వారా ప్రతిసారి అర్జీ దారులు కార్యాలయం చుట్టూ తిరిగే అవసరం ఉండదు కాబట్టి శాశ్వత కుల ధృవీకరణ పత్రం జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఆదాయ ధ్రువీకరణ పత్రం అర్జీ దారులకు త్వరగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను గడువులోపు పరిష్కరించాలన్నారు... ఈరోజు నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) ఎన్ని అర్జీలు వచ్చాయని కలెక్టర్ తహసీల్దార్ ని అడిగి తెలుసుకున్నారు..అర్జీ దారుల సమస్యలను సకాలంలో పరిష్కరించి అర్ధమయ్యే రీతిలో ఎండార్స్‌మెంట్ లు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు..వ్యక్తిగతంగా మాట్లాడి, అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, నందవరం మండల తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో పుల్లయ్య, తదితరులు ఉన్నారు.

# భక్తుల రద్దీతో కిటకిటలాడిన శ్రీశైల మహా క్షేత్రం




మనగళం శ్రీశైలం : శ్రీకృష్ణదేవరాయ గోపురం శ్రీశైలం జూన్ 15 (అఖండ భూమి న్యూస్): నంద్యాల జిల్లాలోని ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీశైల మహాక్షేత్రం ఆదివారం భక్తజన సంద్రంతో కళకళలాడింది. వేసవి సెలవులు, ఆదివారం, సోమవారం శివునికి ప్రీతికరమైన రోజు కావడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్ల దర్శనం కోసం తరలివచ్చారు. హైదరాబాద్, నల్గొండ, మహబూబ్ నంద్యాల కర్నూలు, కడప వంటి పలు, ప్రాంతాల నుంచి భక్తులు ఈ పుణ్యక్షేత్రానికి భారీగా చేరుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణంతో కంపార్ట్మెంట్లు నిండిపోయాయి. ఈ సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆలయ ఈవో శ్రీనివాసులు తెలిపారు...

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

కల్లోల జీవితంపై అక్షరాల వంతెన

నోట్స్ కొనే డబ్బుల్లేక, ఖాళీ సిగరెట్ పెట్టె మీద టీచర్ చెప్పిన పాఠాలు రాసుకుని, వాటిని దారాలతో కుట్టి, చూరుకు వేలాడ దీసి, తీరిక సమయాల్లో చదువుకుని... ఇలాంటి కల్లోల జీవితం లోంచి కమ్యూనిస్టుగా, రచయితగా, అనువాదకుడిగా ఆదర్శవంతమైన జీవితం లోకి ఎదిగారు ఆలూరి భుజంగరావు. శిక్షించకపోతే చదువు రాదని పిల్లల కండ్లలో మిరియపు గంధం పెట్టడం, తల్లిదండ్రులే తమ పిల్లల్ని కమ్మరి దగ్గరికి తీసుకెళ్లి కాళ్లకు సంకెళ్లు వేయించడం వంటి అమానుష పద్ధతులు పాటించే కాలంలో%-% మూడోతరగతి వాచకం కొనమని గొడవపెట్టినందుకు కొనలేని దుస్థితిలో తండ్రి చింతబరికతో చావ బాదడంతో భుజంగరావు గారి చదువు అర్ధాంతరంగా ఆగిపోయింది. తర్వాతేముందీ... గోళీలాటలూ, బీడీలు కాల్చుడాలూ, ఇంట్లో బియ్యం ఎత్తుకెళ్ళి సినిమాలు చూడ్డం, చిరుతిళ్ళూ, చిల్లర తిరుగుళ్ళూనూ!

తొమ్మిదో ఏట పొట్టకూటి కోసం పాట్లు మొదలయ్యాయి. వృద్ధుడైన తండ్రి వల్ల పూట గడవని స్థితిలో భుజంగరావు అన్నలతో కలిసి మధూకరం (భిక్ష) తెచ్చేవారు. పదేళ్ల వయసులోనే హొటల్ కార్మికుడిగా చేరి 23వ ఏట దాకా గుంటూరు, బెజవాడ, తెనాలి, బాపట్ల, చేబ్రోలు పట్టణాల హొటళ్లలో చాకిరీ చేశారు. తిండీ నిద్రా అక్కడే. తెల్లవారు జామున 4 గంటల నుండి రాత్రి 10 గంటలవరకూ పొగలో సెగలో పని. పొట్టకూటి కోసం అలా పాట్లు పడుతూనే హిందీ, తమిళం, కన్నడం, భాషల్ని నేర్చుకున్నారు. కథలు రాశారు. అవి చదివిన కష్టమర్లు హొటల్లో ఈయన్ని చూసి "ఆ రచయిత ఈయనా!" అని మొహం తిప్పుకుపోయే వారట. ఖాళీ సమయాల్లో పుస్తకాలు చదవడం చూసి యజమానులు కస్సుమ నేవారు. నెల జీతంతో పాటు బీడీలకు అర్ధణా దక్షిణ ఇచ్చేవారు. అవి కాల్చుకోడానికి పది నిమిషాల విరామం ఇచ్చే వారు. బీడీలు కాల్చక పోతే అర్ధణాతోపాటు ఆ విరామమూ పోతుందని బీడీలు కాల్చారు. ఓ పక్క హొటల్లో పనిచేస్తూనే, సంగీతం నేర్చుకోవాలన్న ఒక గురువు సలహా ప్రకారం తెల్లవారుజామున చలిలో స్వరసాధన కోసం పార్కులో కూర్చుని, ఎలుగెత్తి అరిచి, లాభం లేదని విరమించుకున్నారు. కొన్నాళ్ళు చిత్రకళ అభ్యసించి థియేటర్లలో బోర్డులు రాసి చేతులు కాల్చుకున్నారు. సురభి నాటక సంస్థలో చేరి చిట్టిపొట్టి వేషాలేశారు. మద్రాసువెళ్లి పూట భోజనమూ, ఐదు రూపాయల కూలీకి 'గొల్లభామ', 'నారద నారది' సినిమాల్లో అతిథి పాత్రలేశారు. దుర్భర జీవితాన్ని గడుపుతూనే హిందీ భాషా సాహిత్యాల అధ్యయనం కోసం హిందీ నేర్చుకున్నారు. ఆయనకు హిందీ నేర్పిన గురువు కూడా ఒక హొటల్ పనివాడే కావడం విచిత్రం. పలక కూడా కొనుక్కోలేని దీన స్థితి చూసి పాపం ఆ గురువే పలక కొనిచ్చాడు. మద్రాసులో అద్దెగది. చింకిచాప కూడాలేని దుస్థితి. ఒక వార్తా పత్రిక మీద పడుకుని మరో పత్రికను కప్పుకుని కాలక్షేపం చేశారు. బ్రతకడానికి హిందీ ట్యూషన్లు చెబుతానంటే, అందుకోసం 'రాష్ట్రభాష' పరీక్ష పాసవ్వాలి గానీ, రాహుల్ సాంకృత్యాయన్నీ, ప్రేమచంద్‌నీ చదివి హిందీ పాఠాలు చెబుతానంటే ఎలా? అని పెదవి విరిచారట. హొటల్లో చదువుకుంటే యజమాని ఒప్పుకోడు కాబట్టి రోడ్డుపక్కన కూర్చుని చదువుకున్నారు. అభ్యుదయ సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. "గోర్కీ జీవితం, 'అమ్మ' నవలా నాకెంత ఇష్టమంటే కడుపుకి ఆపరేషన్ చేయించుకున్నపుడు దాన్ని తల కింద పెట్టుకుని పడుకున్నాను" అన్నారు. ఉద్యోగానికి ఎసరు వస్తుందని తెలిసి కూడా మేడే ప్రదర్శనలో పాల్గొన్నారు. అలా హొటల్లో పని కూడా పోయింది. రచనా వ్యాసంగంలోకి అడుగు పెట్టి 'కుక్క ఆత్మకథ', 'అంతా గమ్మత్తు', 'దిక్కు మొక్కు లేని జనం', 'ప్రజలు అజేయులు' వంటి నవలలు, 'సాహిత్య బాటసారి శారద' జీవిత చరిత్రా రాశారు. ప్రేమ్ చంద్, రాహుల్ సాంకృ త్యాయన్, కిషన్ చం దర్, యష్ పాల్, సరోజ్ దత్తాల రచనలను తెలుగు లోకి అనువదించారు. 'వెలుగురవ్వల జడి'లో తన అనుభవాలను వివరించారు.' 'ప్రభాత్' పత్రికకు సంపాదకులుగా ఉన్నారు. "ప్రతి జాతి జీవితంలోనూ ఒక సమయం వస్తుంది. అధికార మదాంధులూ, డబ్బు మదం కలవారూ, వారి పాలక యంత్రం, కాపలా కుక్కలూ %-% ప్రజల మీద దోపిడీ పీడనలను విస్తృతం చేసి జాతి మనుగడను%-% దుర్భరం చేస్తారు. అలాంటి సమయంలో ప్రజలకు బ్రతకడం కంటే పోరాడి చావడమూ, శాంతికంటే అలజడీ ప్రియాతి ప్రియమైన విషయాలుగా పరిణమిస్తాయి" అంటారు ఆలూరి తన ఆత్మకథ 'గమనా గమనం'లో. 1928 లో గుంటూరు జిల్లా కొండముది గ్రామంలో జన్మించిన ఆయన విరసం సభ్యుడిగా, రచయితగా, అనువాదకుడిగా, జీవితాన్ని అర్థవంతం చేసుకుని 2013 జూన్ 20 న తుదిశ్వాస విడిచారు.

## మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జ్యోషి, ఎం.పి బస్తిపాటి నాగరాజు



మన గళం,మంత్రాలయం : కర్నూలు జిల్లా మంత్రాలయం లోని శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయాన్ని కేంద్ర విని యోగ దారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జ్యోషి, కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజులు దర్శించుకున్నారు.. దర్శనార్థం ఆలయాని కి చేరుకున్న వారికి మఠం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు... ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ ను దర్శించుకుని స్వామి వారి పాద పూజలో పాల్గొన్న మంత్రి, ఎం.పి ..అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు.. అంతకు ముందు పద్మనాభ అతిథి గృహంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జ్యోషిని ఎంపీ నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు.

## వ్యవసాయ అధికారినిగా కలిమున్నీసా



మన గళం అవుకు : నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండల వ్యవసాయ అధికారినిగా కలీమున్నిసా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె నందికొట్కూరు లోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో టెక్నికల్ వ్యవసాయ అధికారిగా పనిచేస్తూ బదిలీపై అవుకు రావడం జరిగింది. అవుకు లో గతంలో పనిచేస్తున్న వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గం నల్లమాడకు బదిలీ అయినట్లు అధికారులు తెలిపారు.

## కేంద్ర విశ్వవిద్యాలయంలో త్వరలో అడ్మిషన్లు ప్రారంభిస్తాం ఎమ్మెల్యే కోట్ల



మన గళండోన్ పట్టణ ంలోని టిడిపి పార్టీ క్యాంపు కార్యాలయంలో ఈరోజు సోమవారం ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర విశ్వవిద్యాలయంలో త్వరలో అడ్మిషన్లు ప్రారంభిస్తామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఐటిఐ మరియు కోట్ల స్టేడియం సమీపంలో ఉన్నటువంటి ప్రభుత్వ సంబంధిత కార్యాలయాలను కలెక్టర్ తో కలిసి పరిశీలించామన్నారు. పరిశీలించిన అనంతరం కేంద్రమునకు నివేదికలు తయారుచేసి పంపించామని తెలిపారు. త్వరలో కేంద్రం నుంచి నిధులు, సిబ్బందిని అలట్ చేస్తే అతి త్వరలో అడ్మిషన్స్ ప్రారంభిస్తామని మీడియాకు తెలిపారు. కేంద్ర విశ్వవిద్యాలయంను డోన్ పట్టణంలో కొనసాగుతుంది. దీనిపై ప్రజలు కేంద్ర విశ్వవిద్యాలయం గురించి ఎలాంటి అపోహలు చెందవద్దని తెలియజేశారు. ఏదిఏమైనాప్పటికీ డోన్ పట్టణంలోనే కేంద్రవిశ్వవిద్యాలయం కొనసాగిస్తామన్నారు.

## పేద విద్యార్థులకు ఈ.యం.సి.వెల్ఫేర్ సొసైటీ ద్వారా రూ.17,50,000/- ల ఉపకార వేతనాల అందజేత




మన గళం,విశాఖపట్టణం : విశాఖపట్నంలో ఎతిహాద్ ముస్లిమ్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా 175 మంది ముస్లిమ్ నిరుపేద విద్యార్థులకు రూ.17,50,000/- ల ఉపకార వేతనాలు అందాయి. కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా తెలంగాణ ప్రభుత్వ మాజీ డిజిపి ఏ.కే.ఖాన్, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శిఏ.ఎం.డి.. ఇంతియాజ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య చాలా ముఖ్యమైన అంశమని, ఎల్లప్పుడూ పిల్లలకు ఉన్నత నాణ్యత విద్యను సాధించడానికి అందరూ కలిసి మద్దతు ఇవ్వాలన్నారు. ఈ.యం.సి.వెల్ఫేర్ సొసైటీ వారు ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు సహాయం చేయటం హర్షణీయమన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు తప్పక అమలు చేస్తాం: డోన్ ఎమ్మెల్యే కోట్ల



మన గళండోన్ : డోన్ ఎమ్మెల్యే కార్యాలయం నందు ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం కింద నగదు ఇంటిలోని అందరీ విద్యార్థులకు అందడం వల్ల వైసీపీకి చెంపపెట్టుగా మారింది, వైసీపీ నీచ రాజకీయాలు మానుకోకపోతే ప్రజలు మరల వారికి బుద్ధి చెబుతూనే ఉంటారని, సూపర్ సిక్స్ పథకాలను తప్పక కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది, అలాగే డోన్ నియోజకవర్గంలో 400 కోట్లతో అభివృద్ధి చేసి చూపెడతాము, నియోజకవర్గంలో 30 సెల్ఫోన్ టవర్లను ఏర్పాటు చేయబోతున్నామని ఇంటింటికి మంచినీటి కుళాయిలను ఇస్తాము, ప్రజలకు సేవ చేయడంలో వెనకడుగు వేయడం ఉండదన్నారు.

## పల్లకీ ఉత్సవం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (15.06.2025) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి. ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.

## కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలివ్వాలి



మన గళం,కల్లూరు : సోమవారం కర్నూలు నగరం కల్లూరు 83,84 సచివాలయల ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వార్డు కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కే.ప్రభాకర్, నగర కమిటీ సభ్యులు హుస్సేన్ భాష మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు భూమిని పేదలందరికీ ఇస్తామని చెప్పిన హామీ హామీగానే మిగిలిపోయిందని వారు విమర్శించారు.ప్రజలు సొంత ఇళ్ళులు లేక ఇప్పటికి వేలకు వేలు బాడుగలు కడుతూ వేరే ఇళ్లలో బతుకుతున్నారని,పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల భారాలతో పాటు ఇది ఒక పెద్ద భారంగా ప్రజలపై ఉందని వారు తెలిపారు.పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలకు చౌకగా భూములను కట్టబెట్టడానికి సిద్ధపడిన ప్రభుత్వం పేదలకు ఇవ్వడానికి ఆలస్యం చేయడం సిగ్గుచేటని వారు విమర్శించారు.కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికల హామీ ప్రకారం అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,ఇళ్ళు కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయలు రుణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటాల నిర్వహించి ప్రభుత్వ భూములలో పేదలందరికీ కొట్టాలు వేయిస్తామని వారు హెచ్చరించారు.ధర్నా అనంతరం నాయకులు సచివాలయం అడ్మిన్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గోవిందు,రమణమూర్తి,పార్టీ నాయకులు లక్ష్మన్న,జైపాల్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పేదలకు 2 సెంట్లు స్థలం వెంటనే ఇవ్వాలి

**– గతంలో ఇచ్చిన అర్జీలు పరిష్కరించాలి**

**– ముజఫర్ నగర్ సచివాలయం వద్ద సిపిఎం ధర్నా**

మన గళం,కల్లూరు : గతంలో ఇంటి స్థలాల కోసం పేదలు ఇచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించి స్థలాలు చూపించాలని సిపిఎం పార్టీ నాయకులు కోరారు ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ముజఫర్ నగర్ 81 82 సచివాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ ధర్నాకు యం దావీదు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె సుధాకరప్ప ఆటో యూనియన్ నాయకులు బి అయ్య స్వామి మాట్లాడుతూ సిపిఎం పార్టీ గత రెండు నెలల కిందట భూ పోరాటం నిర్వహించి ఇళ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వ భూమిలోకి వెళ్లగా కల్లూరు ఎమ్మార్వో గారు అక్కడికి వచ్చి మీరు ఇళ్లస్థలాల అర్జీలు ఇవ్వండి అని చెప్పడం జరిగిందని ఆయన అన్నారు ఎమ్మార్వో గారి హామీ మేరకు గత రెండు నెలల కిందట అర్జీలు ఇవ్వడం జరిగిందని తెలిపారు ఎమ్మార్వో గారు ఆన్లైన్లో పరిశీలిస్తున్నామని అర్హులైన వారికి స్థలాలు ఇస్తామని చెప్పి ఇంతవరకు స్థలాల గురించి ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు సచివాలయం ద్వారా ఇళ్లు లేని వారిని గుర్తించి ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పారని తెలిపారు ఈరోజు ఇళ్ల స్థలాల కోసం సచివాలయం దగ్గర ధర్నా చేయడం జరిగిందని సచివాలయం అధికారులు వచ్చి వినతిపత్రం తీసుకున్నారని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్ ఇంకా మాకు రాలేదని ఆన్లైన్ వచ్చిన వెంటనే దరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారిపేర్లను ప్రకటిస్తామని తెలిపారు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం వెంటనే ఇల్లు లేని నిరుపేదలకి రెండు సెంట్లు స్థలం నగరానికి దగ్గరలో ఉండే విధంగా స్థలాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో పేదల అందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని లేదంటే ప్రభుత్వ భూములను ఆక్రమించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వి విజయ్ కుమార్ ఎం దావీద్ సురేష్ ఎంపి ఆనంద్ టి రామనాగిరెడ్డి ఎస్ బషీర్ అహమ్మద్ మహేష్ ఆచారి గిరిబాబు దానమ్మ ఓబులమ్మ సాలమ్మ ఈశ్వరమ్మ రమణమ్మ వెంకటేశ్వరమ్మ కె కుమారి లక్ష్మి దేవి కృష్ణ వేణి తదితరులు హాజరయ్యారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (15.06.2025) రుద్రా కళాక్షేత్రం, గుంటూరు వారిచే కూచిపూడి నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ కూచిపూడి నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మూషికవాహన, వినాయక కౌత్వం, నమశ్శివాయతే, త్రినేత్రం, జతిస్వరం, శివపాదమంజీరనాదం, ఆనంద తాండవం తదితర గీతాలకు దివ్య, యశస్విని, మేఘన, గీతాంజలి, పావని, వీణావాసవి, లలిత తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా %నాద% నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (15.06.2025) రుద్రా కళాక్షేత్రం, గుంటూరు వారిచే కూచిపూడి నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ కూచిపూడి నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మూషికవాహన, వినాయక కౌత్వం, నమశ్శివాయతే, త్రినేత్రం, జతిస్వరం, శివపాదమంజీరనాదం, ఆనంద తాండవం తదితర గీతాలకు దివ్య, యశస్విని, మేఘన, గీతాంజలి, పావని, వీణావాసవి, లలిత తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా %ావ% నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.



# నందవరం పోలీసు స్టేషన్, నాగల దిన్నె చెక్ పోస్టు తనిఖీ



మన గళం,నందవరం : నందవరం పోలీసు స్టేషన్ ను, నాగల దిన్నె చెక్ పోస్టును కర్నూలు జిల్లా ఎస్పీవిక్రాంత్ పాటిల్ సోమవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. గురుజాల గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం ను దర్శించుకున్నారు. పోలీసులకు తగిన సూచనలు చేశారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాల బారిన పడుకండా ప్రజలకు అవగాహన చేయాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ సిఐ మధుసుధన్ రావు, నందవరం ఎస్సై కేశవ ఉన్నారు.

# అన్నదాతలను ఆదుకోవాలి



మన గళం,కర్నూలు సిటి : కర్నూలు జిల్లాలో కేడీసీసీ బ్యాంక్ ద్వారా రైతులకు విస్తారంగా పంట రుణాలు ఇవ్వాలని స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు కూడా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో బ్యాంకు చైర్మన్ విష్ణువర్దన్ రెడ్డి కి మెమోరాండం సమర్పించారు ఈ మెమోరాండం సమర్పించిన వారిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం మరియు సిపిఐ కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప ఏపీ రైతు సంఘం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు సిపిఐ నగర సహాయ కార్యదర్శి సి మహేష్ ఉన్నారు . ఈ సందర్భంగా వారు కేడిసిసి బ్యాంక్ చైర్మన్ తో వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 15 రోజులైనది రైతులకు పంట రుణాలు ఇచ్చే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ గణనీయంగా పెంచాలని డిమాండ్ చేశారు గతంలో మాదిరిగా కాకుండా వ్యవసాయానికి పెట్టుబడి భారీగా పెరిగింది మిరపకు రెండున్నర లక్ష రూపాయలు ఒక ఎకరానికి పెట్టుబడి అవుతున్నది. ఉల్లికి ఒక ఎకరానికి లక్ష రూపాయలు దాకా పెట్టుబడి అవుతున్నది ఏ పంట తీసుకున్న ఒక ఎకరానికి 50వేల రూపాయలు నుండి 2,50,000 వరకు సాగుకు పెట్టుబడి అవుతున్నది కావున ఇంత భారీ మొత్తంలో రైతులు అధిక వడ్డీలకు తీసుకొని నష్టపోతారు కావున కేటీసీసీ బ్యాంకు వారు ప్రాథమిక వ్యవసాయ సహకార పరమతి సంఘాల ద్వారా విస్తారంగా రుణాలు ఇవ్వాలని కోరారు అంతేకాక కౌలు రైతులకు కూడా పంట రుణాలు ఇవ్వాలి భూ యజమానితో ఏమాత్రం ప్రమేయం లేకుండా భూ యజమాని అనుమతి కూడా లేకుండా పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు కౌలు రైతులకు బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం లేదు ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు వచ్చినా గానీ పంట రుణాలు ఇవ్వడం లేదు అంతేగాక వ్యవసాయానికి రైతులకు సకాలంలో పట్టకుండా వాళ్ళు ఇవ్వని పక్షంలో వ్యవసాయానికి పెట్టుబడి పెట్టలేక రైతులు ఇబ్బందులు గురవుతారు కావున కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి అన్ని కెడిసిసి బ్యాంకు బ్రాంచ్ మేనేజర్లకు ఆదేశాలు జారీ చేసి గతంలో ఇచ్చిన మొత్తాన్ని పెంచి పంట రుణాలు ఇవ్వాలని అడిగారు కర్నూలు జిల్లాలో రికవరీ కూడా బాగా ఉన్నది కావున కేడిసిసి బ్యాంకు యొక్క సేవలు రైతులు సక్రమంగా వినియోగించుకుంటున్నారు ఈ నేపథ్యంలో రైతులను ఆదుకునేది ఒక కేడీసీసీ బ్యాంకు మాత్రమేనని అన్నారు అంతేగాకుండా స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలు మరియు చేతివృత్తి దారులకు, రైతులకు గొర్రెలు, మేకలు కొరకు కూడా విస్తారంగా రుణాలు ఇవ్వాలని వారు చైర్మన్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మాట్లాడుతూ రైతులకు రుణాలు ఇవ్వడానికి కేడీసీసీ బ్యాంక్ సమర్ధంగా ఉన్నదని గతంలో ఇచ్చిన రుణాలను పెంచి ఇవ్వబోతున్నామని కావున రైతులు ఏ మాత్రమూ భయపడాల్సిన అవసరం లేదని కేడీసీసీ బ్యాంకు యొక్క సేవలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో నగర కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులు సోమన్న తదితరులు పాల్గొన్నారు

# తక్షణమే అంగన్వాడి కార్మికులందరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి సిఐటియు డిమాండ్

మన గళం గూడూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలోని గూడూరు పట్టణంలో సోమవారం రోజు అంగన్వాడి కార్మికుల అందరికీ తక్షణమే తల్లికి వందనం పథకాన్ని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతూ సోమవారం గూడూరులో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గూడూరు తహసిల్దార్ కార్యాలయం ముందు మండలంలోని అంగన్వాడి కార్మికులు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి జే,మోహన్, మండల అధ్యక్షుడు గుంటప్ప, అంగన్వాడి వర్కర్స్%ం% హెల్పర్స్ యూనియన్ మండల నాయకురాలు సుజాత, రతమ్మలు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ ను ఆన్లైన్లో ప్రభుత్వ ఉద్యోగులుగా చూపటం తో అంగన్వాడీ కార్మికులకు ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడంలేదని వారు అన్నారు, ఈ విషయంపై గత ప్రభుత్వ హయాంలో అనేక సార్లు ప్రభుత్వానికి విన్న వించుకున్న పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు, చివరకు 42 రోజులు పాటు అంగన్వాడి కార్మికుల సమ్మె చేస్తే సమ్మె సందర్భంగా మీకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అయ్యేటట్లు చేస్తామని గత ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది కానీ జీవో రూపంలో ఇవ్వకపోవడంతో తర్వాత వచ్చిన ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అంగన్వాడి ఉద్యోగులకు వర్తించడం లేదు గతంలో సమ్మె సందర్భంగా చంద్రబాబు నాయుడు గారు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు, కానీ



అధికారంలోకి వచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కూడా అంగన్వాడి కార్మికులకు ఆ సంక్షేమ పథకాలు అమలు కావడంలేదని, గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా అంగన్వాడీలపై నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వం నెలకు 12 వేల లోపు ఆదాయమున్న వారందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులని ప్రకటించిందని, అంగన్వాడి టీచర్ కు నెలకు 11,500,/రూ, ఆయాలకు నెలకు 7,000/రూ లు మాత్రమే గౌరవ వేతనం గా ఇస్తున్నారని, ఈ రకంగా చూసుకుంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అంగన్వాడీ కార్మికులు అర్హులని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అంగన్వాడి కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అంగన్వాడీ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని, అదేవిధంగా తక్షణమే తల్లికి వందనం అంగన్వాడీలకు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని గూడూరు డిప్యూటీ తాసిల్దార్ ధనుంజయ రెడ్డి గారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శాంతన్న, అంగన్వాడి కార్మికులు సునంద, నాగేంద్రమ్మ,చాంద్ బి, రామాంజనమ్మ, వరలక్ష్మి, మరియమ్మ, మేరీ, సుబ్బమ్మ, రామేశ్వరి, సుజాత, మరియు మండలంలోని అంగన్వాడీ కార్మికులు పాల్గొనడం జరిగింది

# సున్నిపెంటలో డ్రోన్ తో నిఘా రెండవ పట్టణ -సిఐ చంద్రబాబు





మనగలం : శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా సున్నిపెంటలో డ్రోన్ తో ఏర్పాటు చేసినట్లు రెండవ పట్టణ సీఐ చంద్రబాబు తెలిపారు. నంద్యాల జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రానా ఆదేశాలతో ఆత్మకూరు డిఎస్పి సూచనల మేరకు..శ్రీశైలం సర్కిల్లోని పోలీస్ సిబ్బందికి డ్రోన్ పై మూడు రోజులు పాటు శిక్షణను ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..డ్రోన్ ద్వారా సంఘ విద్రోహ చర్యలకు అడ్డుకట్ట వేస్తామన్నారు. బహిరంగంగా మద్యం సేవించడం పేకాట తదితరాలపై ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు చేపడతామన్నారు.

# మాదిగ మహా మేళ కార్యక్రమం జయప్రదం చేయండి

మన గళం,కర్నూలు రూరల్ : ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య కర్నూలు లో అన్నారు. 30 సంవత్సరాల పోరాటం ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధించామని ఆయన మీడియా సమావేశంలో తెలిపారు. వర్గీకరణకు పాటు పడిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి బ్రహ్మయ్య ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణ అంశంలో చిత్తశుద్ధిని చాటుకున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలుపుతూ జులై 7వ తేదీ ఒంగోలు లో నిర్వహిస్తున్న మాదిగ మహామేళ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని ఆయన కోరారు. ఈకార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ లను ఆయన స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈకార్యక్రమం లో బ్రహ్మయ్య తోపాటు వెంకటేశ్వర్లు, పులి కొలత్, రాజశేఖర్, శ్రీరాములు, రాధ, గౌతమి, లాజర్, దేవదానం, శ్రీరాములు, చిన్న తదితరులు పాల్గొన్నారు..

# కూటమి ప్రభుత్వం అంగన్వాడి వర్కర్స్ అందరికీ తక్షణమే తల్లికి వందనం పథకం అమలు చేయాలి



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో సోమవారం అంగన్వాడి వర్కర్స్ అందరికీ తక్షణమే తల్లికి వందనం పథకం అమలు చేయాలి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం వారు సిఐటియు మండల కార్యదర్శి జిపి వీరన్న ఆధ్వర్యంలో ప్రాజెక్టు నాయకురాలు సూలమ్మ అధ్యక్షతన తాహసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్షులు గఫూర్మియా పాల్గొని ప్రసంగించారు రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై వారు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ కు సంక్షేమ పథకాలు ఏమీ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుంది గత ప్రభుత్వంలో అంగన్వాడి కార్యకర్తలు 42 రోజులపాటు సమ్మె చేస్తే సమ్మె సందర్భంగా అప్పటి ప్రభుత్వం చర్చలు జరిపి సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తామని హామీ ఇచ్చింది జీవో మాత్రం విడుదల చేయలేదు సమ్మె సందర్భంగా అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కూడా మేము అధికారంలోకి వస్తే మీకు అన్ని రకాలుగా సంక్షేమ పథకాల అమలు చేసి ఆదుకుంటామని ఆయనతోపాటు తోటి నాయకులంతా అక్కడక్కడ సమ్మె శిబిరాల దగ్గర హామీలు ఇచ్చారు ఇప్పుడు సంక్షేమ పథకాలు కాదు కదా ప్రస్తుతం విడుదల చేసిన తల్లికి వందనం పథకం అంగన్వాడి కార్యకర్తలకు లేదని చెప్తున్నారు ప్రభుత్వం చెప్తుంది నెలకు 12,000 రూపాయల ఆదాయం లోపల ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుందని అంటున్నారు కానీ అంగన్వాడీలకు అన్ని కలుపుకొని నెలకు 11500 మాత్రమే అది కూడా పనికి తగిన పారితోషకం ఇస్తున్నారు ఆన్లైన్లో ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తూ సంక్షేమ పథకాలను అంగన్వాడీలకు రాకుండా ఈ ప్రభుత్వం చేస్తుంది గతంలో మీరు ఇచ్చిన వాగ్దానాలు ఏమయ్యాయి అని వారన్నారు అంగన్వాడీ మహిళలు చాలీచాలని జీతాలతో పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల వల్ల కుటుంబాలను పోషించలేక నానా ఇబ్బందులు పడుతున్నారు వారి పిల్లలను చదివించుకోవాలని తపనతో ఒక పూట తిండి తిని తినక బడికి పంపిస్తున్నారు ఏదో ప్రభుత్వం ఇస్తుంది లే అని ఆశతో ఉంటే మరి తల్లికి వందనం పథకం అంగన్వాడీలకు లేదని చెప్పడం చాలా దుర్మార్గం ప్రభుత్వమిచ్చినటువంటి ప్రతి హామీని నిలబెట్టుకోవాలి ఎందుకంటే అంగన్వాడీలు కూడా పేదవాళ్లు వెంటనే ప్రభుత్వం పునరాలోచించి అంగన్వాడీ కార్యకర్తలకు సంక్షేమ పథకాలతో పాటు తక్షణమే తల్లికి వందనం పథకం అమలు చేయాలని వారు ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు అలాగే తల్లికి వందనం పథకంలో అర్హత ఉన్నవాళ్లు చాలామందికి రాలేదు కరెంట్ బిల్లును ఇంకోటి అను ఇంకోటి అను సాకు చూపించి ఆపేశారు తల్లికి వందనం రాని వారందరికీ ప్రభుత్వం పట్టించుకోని సచివాలయాల ద్వారా విచారణ చేయించి అర్హులందరికీ కూడా వెంటనే వారందరికీ తల్లికి వందనం పథకం అమలు చేయాలని అన్నారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కోడుమూరు తహసిల్దార్ బి నాగరాజుకు అందజేశారు ఈ కార్యక్రమంలో అరుణ. హైమావతి. రజియా. భాగ్యమ్మ విజయ సుశీల. ఫాతిమా. ఎర్రక్క. మండలంలోని అంగన్వాడీ టీచర్లందరూ తదితరులు పాల్గొన్నారు

# అధికారికి వినతిప్రతం అందజేత



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : సోమవారం కర్నూలు నగరంలో స్పందన కార్యక్రమంలో అంగన్వాడి అసోసియేషన్ ఏ ఐ టి యు సి అనుబంధం రాష్ట్ర అధ్యక్షురాలు లలితమ్మ ఐసిడిఎస్ సూపరింటెండెంట్ కి రాష్ట్రంలో అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం అయినది. ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సూపర్ సిక్స్ పథకాలు,పెన్షన్ రేషన్ కార్డుల సమస్యలు గురించి అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించడం అయినది ప్రభుత్వం అమలు చేసినటువంటి తల్లికి వందనం పథకం రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్స్ మరియు మినీ టీచర్లు ఎవ్వరు ఈ పథకానికి అనర్హులు అని ఆన్లైన్లో పొందుపరచడమైనది అలాగే రేషన్ కార్డులు అప్లై చేసుకోవడానికి వెళితే అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగస్తులని అందుకోసం వీరు ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలకి అనర్హులు అని చెప్పడం జరిగింది. దయచేసి ప్రభుత్వం వెంటనే ప్రజా సాధికార సర్వేలో అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగస్తులన్న నమోదును వెంటనే తొలగించాలని అలాగే ప్రతి నెల 5వ తారీఖున వేతనాలు మరియు బిల్స్ అన్ని జమ చేయాలని అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న బియ్యం సోనామసూరి బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నుండి వచ్చే రేషన్ అంగన్వాడి కేంద్రాలకి నేరుగా అందజేయాలని తెలియజేయడమైనది ప్రస్తుతం తల్లికి వందనం పథకానికి అర్హులైనటువంటి పిల్లల తల్లితండ్రులకి అమౌంట్ జమ అవుతున్నందున వీలైనంత తొందరలో అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్స్ మరియు మినీ టీచర్లకి కూడా వీలైనంత తొందరలో తల్లికి వందనం పథకం అమలు చేయాలని చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడేశ్వరి మరి కొంతమంది అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నతమైన విజయాలను ఆస్వాదిస్తున్నా' సమంత



మన గళం, కీర్తిప్రతిష్టలకు అతీతంగా.. స్వేచ్ఛగా జీవితాన్ని గడపటమే నిజమైన విజయమని చెప్పింది అగ్ర కథానాయిక సమంత. గత రెండేళ్లుగా తాను నటించిన సినిమాలు రాలేదని, ఈ సంధికాలంలో తానెంతో పరిణితి సాధించానని పేర్కొంది. తాజా ఇంటర్వ్యూలో ఈ భామ పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. జీవితం తాలూకు ఒకే వృత్తానికి పరిమితం కాకుండా స్వేచ్ఛగా వృద్ధిలోకి రావడం, పరిణితి సాధించడం అన్నింటికంటే ముఖ్యమని చెప్పుకొచ్చింది. 'ఖుషి' తర్వాత సమంత ప్రధాన పాత్రలో నటించిన చిత్రమేది విడుదల కాలేదు. ఆమె నిర్మించిన 'శుభం' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఇందులో సమంత అతిథి పాత్రలో కనిపించింది. ఈ నేపథ్యంలో రెండేళ్ల విరామం తీసుకోవడానికి గల కారణాలను సమంత వివరించింది. ఇప్పుడు నాకు విజయాలు లేవని చాలా మంది భావిస్తున్నారు కావొచ్చు. కానీ గతంలో కంటే ఇప్పుడే నేను బాగున్నా. ప్రతీ రోజు ఉత్సాహంగా నిద్రలేస్తున్నా. జీవితాశయం దిశగా స్పష్టంగా ఆలోచిస్తున్నా. ఓ రకంగా చెప్పాలంటే ఇప్పుడే నేను ఉన్నతమైన విజయాలను ఆస్వాదిస్తున్నా' అని సమంత చెప్పింది. ప్రస్తుతం స్వీయనిర్మాణంలో సమంత 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తున్నది. హిందీలో 'రక్త్ బ్రహ్మాండ్' సిరీస్‌తో ముందుకురానుంది.

## ప్రభాస్ ఈజ్ బ్యాక్.... ది రాజా సాబ్ టీజర్ విడుదల..




మన గళం, రెబల్ స్టార్ ప్రభాస్ 'సలార్', 'కల్కి 2898 ఏడీ' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న తర్వాత మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ చిత్రం మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఈ చిత్రంతో వింటేజ్ ప్రభాస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని దర్శకుడు మారుతి చాలా బలంగా చెబుతున్నారు. 'ది రాజా సాబ్' నుంచి ఇప్పటి వరకు విడుదలైన స్టిల్స్ చూస్తే అభిమానుల్లో కూడా నమ్మకం బలపడింది. ది రాజా సాబ్ చిత్రం రొమాంటిక్ హారర్ కామెడీ జానర్‌లో రూపొందుతోంది. ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దాదాపు చిత్ర షూటింగ్ పూర్తైనట్టు తెలుస్తుండగా, ఈ మూవీని డిసెంబర్ 5, 2025న విడుదల చేయనున్నట్టు కొద్ది రోజుల క్రితం ప్రకటించారు మేకర్స్ . ఇక చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా కొద్ది సేపటి క్రితం టీజర్ విడుదల చేశారు. ఇది ఫ్యాన్స్ అంచనాలని రెట్టింపు చేసింది. వింటేజ్ ప్రభాస్ ఈజ్ బ్యాక్ అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఇక ఇప్పటి నుండి ఇండియా అంతా 'రాజా సాబ్' మ్యాడ్‌నెస్ చూస్తుంది. ప్రేక్షకులు అందరికీ ఒక విజువల్ ఫీస్ట్. టీజర్ మాత్రం చితక్కొట్టేసింది. ఇన్నాళ్లు వెయిట్ చేసిన దానికి మంచి ప్రతిఫలం దక్కిందని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.ఫ్యాన్స్ ప్రభాస్ ను ఎలా చూడాలనుకుంటున్నారో మారుతి ప్రభాస్ ను అలా చూపించారు. ట్రైలర్లో చివరి షాట్, డైలాగ్ మాత్రం అందరికీ నచ్చేలా ఉంది.148 సెకన్ల నిడివి ఉన్న ఈ రాజా సాబ్ టీజర్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ముగ్గురు హీరోయిన్ల గ్లామర్, వారితో ప్రభాస్ చేసిన సీన్లు, కామెడీ, రొమాంటిక్ ట్రాక్ అదిరిపోయింది. ఇక సంజయ్ దత్ వింత గెటప్స్, ఆ రాజ మహల్ చుట్టూ జరిగే కథ, హారర్ ఎలిమెంట్స్ అదిరిపోయాయి అనే చెప్పాలి. వీఎఫ్ఎక్స్ కూడా బాగుంది. ఈ టీజర్‌ను అధికారికంగా విడుదల చేయకముందే ఆన్‌లైన్‌లో లీక్ కావడం, మేకర్స్‌కు ఆందోళన కలిగించింది. లీక్ అయిన కంటెంట్‌ను షేర్ చేసే అకౌంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభాస్ అభిమానులు ఈ చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం ఐదు భాషల్లో వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా భారీ హవేలీ సెట్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. 41,256 స్క్వేర్ ఫీట్ విస్తీర్ణంతో ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ ఈ రికార్డ్ స్థాయి హవేలీ సెట్ ను నిర్మించారట.. భారతీయ సినిమా చరిత్రలో మరే హారర్ మూవీకి ఇంత భారీ సెట్ నిర్మించలేదు. ఈ సినిమాతో ప్రభాస్ క్రేజ్ మరింత పెరగనుందని అంటున్నారు.

## మనసులో మాట చెప్పిన అందాల తార స్నేహ..



మన గళం, స్నేహ.. తెలుగు తమిళ్ భాషల్లో సినిమాలు చేసి ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. స్నేహను ఇష్టపడని వారు ఎవరూ ఉండరు అనడంలో అతిశయోక్తి లేదు. స్నేహ అసలు పేరు సుహాసిని. తెలుగులో ఈ భామ ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది వాటిలో సంక్రాంతి, రాధాగోపాళం, శ్రీరామదాసు వంటి క్లాసిక్ హిట్స్ కూడా ఉన్నాయి. స్నేహ తెలుగులో తొలివలపు అనే సినిమాతో పరిచయం అయ్యింది. ఈ సినిమాలో గోపిచంద్ హీరోగా నటించాడు. ఆతర్వాత ప్రియమైన నీకు సినిమా సూపర్ హిట్ గా నిలిచింది ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది ఈ భామ. తెలుగుతో పాటు తమిళ్ లోనూ నటించి మెప్పించింది. చూడచక్కని రూపంతో పాటు అద్భుతమైన నటనతోనూ ఆకట్టుంది స్నేహ. తెలుగులో వరుసగా హనుమాన్ జంక్షన్, శ్రీరామదాసు, మహారధి,మధుమాసం, సంక్రాంతి, వెంకీ,ఏవండోయ్ శ్రీవారు, పాండురంగడు లాంటి సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఆతర్వాత స్నేహ ఈ మధ్యకాలంలో సహాయక పాత్రల్లో నటిస్తుంది. అల్లు అర్జున్ హీరోగా నటించిన సత్యమూర్తి, రామ్ చరణ్ హీరోగా చేసిన వినయ విధయ రామ సినిమాల్లో సహయక పాత్రల్లో మెరిసింది స్నేహ. కాగా రీసెంట్ గా దళపతి విజయ్ హీరోగా నటించిన గోట్ సినిమాలో ఆయన భార్యగా చేసి ఆకట్టుకుంది. స్నేహ తమిళ్ లోనూ చాలా మంది స్టార్ హీరోలతో సినిమాలు చేసింది. విజయ్, అజిత్, కమల్, సూర్య, ప్రశాంత్, ధనుష్ లతో నటించింది. ముఖ్యంగా దళపతి విజయ్, అజిత్ లతో ఆమె సూపర్ హిట్ సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన ఫేవరెట్ హీరో ఎవరు అనేదానికి సమాధానం చెప్పారు. స్నేహ మాట్లాడుతూ.. తనకు అజిత్ అంటే ఇష్టమని అన్నారు. ఇక స్నేహ ప్రస్తుతం ఆచితూచి సినిమాలు చేస్తున్నారు. నటనకు ప్రదాన్యత పాత్రలను ఎంచుకుంటున్నారు స్నేహ. అలాగే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే స్నేహ రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు.

## ఎంత బిజీగా ఉన్నా రావాల్సిందే...



మన గళం, ప్రజా యుద్ధనౌక గద్దర్ పేరుతో తెలంగాణ ప్రభుత్వం సినీ అవార్డుల ప్రదానోత్సవాన్ని హైదరాబాద్ హైటెక్స్‌లో శనివారం నాడు గ్రాండ్‌గా నిర్వహించింది. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్టుగా అటెండ్ అయిన ఈ వేడుకల్లో అవార్డులకు ఎంపికైన నటీనటులతో పాటు టాలీవుడ్‌కి చెందిన అనేకమంది సెలబ్రిటీలు తళుక్కున మెరిశారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, రాష్ట్ర ప్రభుత్వం కలిసి నిర్వహించిన ఈ వేడుకల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన సినిమాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కారాలు అందజేశారు. ప్రశంసా పత్రంతో పాటు క్యాష్ ప్రైజ్ ను కూడా అందించారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత జరిగిన ఈ ఈవెంట్‌తో టాలీవుడ్‌లో సందడి వాతావరణం నెలకొంది. అయితే తెలంగాణలో జరిగినట్లే, ఏపీలో కూడా ఫిల్మ్ అవార్డుల వేడుకను అక్కడి ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో టాలీవుడ్‌కు చెందిన నటీనటులు, దర్శకనిర్మాతలు, సాంకేతిక నిపుణులకు బడా నిర్మాత దిల్ రాజు విజ్ఞప్తి చేశారు. అందరికీ చెబుతున్నా.. గుర్తు పెట్టుకోండి అవార్డులు వచ్చినవాళ్లు స్వయంగా ఫంక్షన్‌కు వచ్చి స్వీకరించాలని దిల్ రాజు కోరారు. ఏ స్టేట్ అయినా, షూటింగ్స్‌లో ఎంత బిజీగా ఉన్నా రావాల్సిందేనన్నారు ఆయన. ప్రభుత్వంతో కలిసి నడవాల్సిన బాధ్యత సినీ ఇండస్ట్రీలో ఉన్నవాళ్లందరిపై ఉందని, ఈ విషయాన్ని అందరు అర్థం చేసుకోవాలన్నారు చైర్మన్. అయితే తెలంగాణ సర్కార్ వైభవోపేతంగా నిర్వహించిన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ ఫంక్షన్‌కు అవార్డులు వచ్చిన కొందరు నటీనటులు, డైరెక్టర్లు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు హాజరు కాలేదు. తమకు వచ్చిన అవార్డులను కూడా స్వీకరించలేదు. దీన్ని దృష్టిలో పెట్టుకునే దిల్ రాజు ఈ విజ్ఞప్తి చేసి ఉంటారని టాలీవుడ్ వర్గాలు భావిస్తున్నాయి. భవిష్యత్తులో ఏపీలో జరగబోయే సినీ అవార్డుల ఫంక్షన్‌కు కూడా వాళ్లు డుమ్మా కొట్టకుండా ఉండేందుకు ఆయన ఈ కామెంట్లు చేశారని భావిస్తున్నారు.

## 4 మ్యాచ్‌ల్లోనే 100 సిక్సర్లు.. 2025లో కొత్త చరిత్ర సృష్టిస్తుందో లేదో చూడాలి.




మన గళం, అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ 20 టోర్నమెంట్‌లో బ్యాట్స్‌మెన్ ప్రతిభ కొనసాగుతోంది. 6 జట్ల మధ్య జరిగిన ఈ పోరులో మొదటి 4 మ్యాచ్‌లు సిక్సర్ల వర్షం కురిపించాయి. ఫిన్ అలెన్ కేవలం 2 మ్యాచ్‌ల్లోనే 23 సిక్సర్లతో ప్రత్యేకంగా ఆకట్టుకున్నాడు. అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో సిక్సర్ల వర్షం కురుస్తోంది. ఫలితంగా, కేవలం 4 మ్యాచ్‌లు ముగిసే సమయానికి 100 సిక్స్‌ల మార్కును దాటారు. అంటే మొదటి 4 మ్యాచ్‌ల్లోనే బ్యాటర్లు వందకు పైగా సిక్సర్లు కొట్టారని అర్థం. ఈ విధంగా, అత్యధిక సిక్సర్లు బాదిన టాప్ బ్యాట్స్‌మన్ శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ ఫిన్ అల్లెన్. 2 ఇన్నింగ్స్‌లలో బ్యాటింగ్ చేసిన అల్లెన్ ఇప్పటివరకు 23 సిక్సర్లు బాదాడు. జాబితాలో రెండవ స్థానంలో శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ యువ బ్యాట్స్‌మన్ జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ ఉన్నాడు. మూడవ స్థానంలో బ్యాటింగ్ చేస్తున్న జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ 2 ఇన్నింగ్స్‌లలో మొత్తం 11 సిక్సర్లు కొట్టాడు. అదేవిధంగా, వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టు తరపున ఆడుతున్న న్యూజిలాండ్ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ రచిన్ రవీంద్ర కూడా అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శనను ప్రదర్శించాడు. ఈ జాబితాలో రాచిన్ రవీంద్ర మూడవ స్థానంలో ఉన్నాడు. 2 ఇన్నింగ్స్‌లలో మొత్తం 9 సిక్సర్లు కొట్టాడు. టెక్సాస్ సూపర్ కింగ్స్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ డెవాన్ కాన్వే 6 సిక్సర్లు బాదగా, వాషింగ్టన్ ఫ్రీడమ్‌కు చెందిన మిచెల్ ఓవెన్ 5 సిక్సర్లు బాదాడు. ఎంఐ న్యూయార్క్‌కు చెందిన అనుభవజ్ఞుడైన బ్యాట్స్‌మన్ కీరన్ పొలార్డ్, లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్‌కు చెందిన ఉన్ముక్త్ చంద్, శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్‌కు చెందిన సంజయ్ కృష్ణమూర్తి తలా 5 సిక్సర్లు బాదారు. మొత్తం మీద, మేజర్ లీగ్ %ు%20 టోర్నమెంట్‌లో సిక్సర్ల వర్షం కురుస్తోంది, మరియు టోర్నమెంట్ ముగిసే సమయానికి సిక్సర్ల సంఖ్య వెయ్యి మార్కును దాటుతుందని అంచనా. 2025లో కొత్త చరిత్ర సృష్టిస్తుందో లేదో చూడాలి.

## భారత్, పాక్ మ్యాచ్‌కు లైన్ క్లియర్.. ఎప్పుడు, ఎక్కడంటే?

మన గళం, ఈ ఏడాది వన్డే ప్రపంచ కప్‌లో భారత్, పాకిస్తాన్ తలపడనున్నాయి. తాజాగా ఇందుకు సంబంధించిన వేదిక, తేదీ వివరాలు వెల్లడయ్యాయి. సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభమయ్యే మహిళల ప్రపంచ కప్‌లో, భారత జట్టు బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియంలో శ్రీలంకతో తలపడుతుంది. పాకిస్తాన్‌తో భారత్ హై ప్రొఫైల్ మ్యాచ్ తటస్థ వేదికలో జరుగుతుంది. ఈ రెండు జట్లు అక్టోబర్ 5న కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో తలపడనున్నాయి. బంగ్లాదేశ్‌తో మ్యాచ్ అక్టోబర్ 26న బెంగళూరులో జరుగుతాయి. డిఫెండింగ్ ఛాంపియన్స్ ఆస్ట్రేలియా అక్టోబర్ 1న ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో న్యూజిలాండ్‌తో తమ ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అక్టోబర్ 8న కొలంబోలో పాకిస్థాన్‌తో తలపడుతుంది. అక్టోబర్ 22న ఇండోర్‌లో ఆస్ట్రేలియా ఇంగ్లాండ్‌తో మ్యాచ్ జరుగుతుంది. ఇది మునుపటి ఎడిషన్ ఫైనల్‌కు తిరిగి జరిగే మ్యాచ్ అవుతుంది. మధ్య జరిగిన హైబ్రిడ్ ఒప్పందం ప్రకారం, పాకిస్తాన్ తన అన్ని మ్యాచ్‌లను కొలంబోలో ఆడుతుంది. పాకిస్తాన్ అక్టోబర్ 2న బంగ్లాదేశ్, అక్టోబర్ 15న ఇంగ్లాండ్, అక్టోబర్ 18న న్యూజిలాండ్, అక్టోబర్ 21న దక్షిణాఫ్రికా, అక్టోబర్ 24న శ్రీలంకతో తలపడుతుంది. ఇంగ్లాండ్ జట్టు ఇతర ప్రధాన మ్యాచ్‌లలో బెంగళూరులో (అక్టోబర్ 3) దక్షిణాఫ్రికాతో లీగ్ దశ మ్యాచ్, గౌహతిలోని %ూజాూ% స్టేడియంలో శ్రీలంక (అక్టోబర్ 11), న్యూజిలాండ్ (అక్టోబర్ 26)తో మ్యాచ్‌లు జరుగుతాయి.

బంగ్లాదేశ్ తన ప్రచారాన్ని పాకిస్థాన్‌తో ప్రారంభిస్తుంది. దీనితో పాటు, విశాఖపట్నంలోని  స్టేడియంలో మరో మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. అదే సమయంలో కొలంబోలో (అక్టోబర్ 20) శ్రీలంకతో కూడా తలపడాలి. ఇంతలో, దక్షిణాఫ్రికా ఇండోర్‌లో న్యూజిలాండ్ (అక్టోబర్ 6), ఆస్ట్రేలియా (అక్టోబర్ 25)తో ఆడాలి. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త సంబంధాల కారణంగా, పాకిస్తాన్ మ్యాచ్‌లు తటస్థ వేదికలో జరుగుతాయి. వాస్తవానికి, భారతదేశం తన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 మ్యాచ్‌లను ఆతిథ్య దేశం పాకిస్తాన్‌లో కాకుండా దుబాయ్‌లో ఆడింది. పాకిస్తాన్‌లో పర్యటించడానికి భారతదేశం నిరాకరించింది. దీనికి ప్రతిస్పందనగా పాకిస్తాన్ సమీప భవిష్యత్తులో టోర్నమెంట్ కోసం భారతదేశానికి వెళ్లదని పీసీబీ తెలిపింది. ఈ టోర్నమెంట్‌లో 28 లీగ్ మ్యాచ్‌లు ఉంటాయి. ఆ తర్వాత మూడు నాకౌట్ మ్యాచ్‌లు బెంగళూరు, ఇండోర్, గౌహతి, విశాఖపట్నం, కొలంబోలో జరుగుతాయి. మొదటి సెమీ-ఫైనల్ అక్టోబర్ 29న గౌహతిలో జరుగుతుంది. అయితే, పాకిస్తాన్ సెమీ-ఫైనల్‌కు చేరుకుంటే, ఈ మ్యాచ్ గౌహతికి బదులుగా కొలంబోలో జరుగుతుంది. రెండవ సెమీ-ఫైనల్ అక్టోబర్ 30న బెంగళూరులో జరుగుతుంది. నవంబర్ 2న జరిగే ఫైనల్ బెంగళూరు లేదా కొలంబోలో జరుగుతుంది.

## సచిన్ టెండూల్కర్ ప్రత్యేక విజ్ఞప్తి..



మన గళం, 2025: భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జూన్ 20 నుండి ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్‌లో జరగనున్న ఈ సిరీస్ కోసం టీం ఇండియా పూర్తి స్థాయిలో కసరత్తు చేస్తోంది. ఇంతలో, ఇండియా-ఇంగ్లాండ్ సిరీస్‌ను కొత్త పేరుతో తెరపైకి తీసుకురావడానికి బీసీసీఐ, ఈసీబీ సన్నాహాలు చేస్తున్నాయి. దీనిలో భాగంగా, ఇండో-ఇంగ్లాండ్ సిరీస్‌కు 'టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీ' అని పేరు పెట్టాలని నిర్ణయించారు. గతంలో, ఇంగ్లాండ్‌లో జరగనున్న ఈ ఇండియా-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌ను 'పటౌడీ ట్రోఫీ' అని పిలిచేవారు. పటౌడీ ట్రోఫీని మొదటిసారి 2007లో ఆడారు. భారత క్రికెట్ దిగ్గజాలు ఇఫ్తికార్ అలీ ఖాన్ పటౌడీ, మన్సూర్ అలీ ఖాన్ పటౌడీల గౌరవార్థం ఇండో-ఇంగ్లాండ్ సిరీస్ కోసం ట్రోఫీకి పటౌడీ అని పేరు పెట్టారు. ఇండియా-ఇంగ్లాండ్ సిరీస్ కోసం పటౌడీ పేరును సచిన్ టెండూల్కర్, జేమ్స్ ఆండర్సన్ పేరును ఉంచాలని ఇప్పుడు నిర్ణయించింది. ఈ నిర్ణయం తర్వాత, సచిన్ టెండూల్కర్ దిగ్గజ క్రికెటర్ వారసత్వాన్ని కొనసాగించాలని కి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం, సచిన్ టెండూల్కర్ బీసీసీఐ, ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు అధికారులతో మాట్లాడి, ఇండియా-ఇంగ్లాండ్ సిరీస్‌కు తన పేరు పెట్టవద్దని అభ్యర్థించారు. అలాగే, మునుపటి పటౌడీ ట్రోఫీని ఇండో-ఇంగ్లాండ్ సిరీస్‌లో కొనసాగించాలని కూడా ఆయన అభ్యర్థించారు. ఇదిలా ఉండగా, గతంలో బీసీసీఐ కార్యదర్శిగా, ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అధ్యక్షుడిగా ఉన్న జై షాకు సచిన్ టెండూల్కర్ కూడా భారత్-ఇంగ్లాండ్ సిరీస్‌లో పటౌడీ వారసత్వాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై జే షా ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డుతో చర్చించారని, తదనుగుణంగా, ఇండో-ఇంగ్లాండ్ సిరీస్‌లో ఇచ్చే అవార్డుకు పటౌడీ పేరు పెట్టే అవకాశం ఉందని తెలిసింది. అంటే, ఇక్కడ టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీతో పాటు, ఒక అవార్డుకు పటౌడీ పేరు పెట్టనున్నారు. ట్రోఫీ ఆవిష్కరణ వాయిదా.. భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగే టెస్ట్ సిరీస్ కోసం కొత్త ట్రోఫీని జూన్ 14న ఆవిష్కరించాల్సి ఉంది. అయితే, అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తర్వాత ఈ కార్యక్రమం వాయిదా పడింది. ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం జూన్ 20కి ముందే జరిగే అవకాశం ఉంది.

## అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణం గెలిచిన యాజిక్



మన గళం, ఢిల్లీ: ఈశాన్య రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన భారత యువ అథ్లెట్ హిల్లాంగ్ యాజిక్ చరిత్ర సృష్టించింది. భూటాన్ వేదికగా జరిగిన దక్షిణాసియా బాడీ బిల్డింగ్ అండ్ ఫిజిక్ స్పోర్ట్స్ చాంపియన్‌షిప్‌లో 25 ఏండ్ల యాజిక్ స్వర్ణంతో పాటు రజతం సాధించింది. ఈ క్రమంలో ఆమె అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణం గెలిచిన తొలి అరుణాచల్ ప్రదేశ్ అథ్లెట్‌గా రికార్డులకెక్కింది. యాజిక్‌ను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఫెమా ఖండు, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రశంసల్లో ముంచెత్తారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310